# వీధి కుక్కల వైరస్ భయం

## గ్రామస్తుల్లో ఆందోళన అధికారుల నిర్లక్ష్యం,చర్యల కోసం డిమాండ్

తొలి సమయం, ఇల్లందు:

ఇల్లందు మండలం, సుదిమల్ల గ్రామపంచాయతీ లో వీధి కుక్కలకు వైరస్ సోకినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కొన్ని గల్లీలో బొచ్చు పూర్తిగా ఊడిపోయి, శరీరంపై గాయాలతో తిరుగుతున్న కుక్కలు కనిపించడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఒకే ప్రాంతంలో పలుచోట్ల ఇలాంటి కుక్కలు కనిపించడం స్థానికులను కలవరపెడుతుంది. ఈ కుక్కలు అనారోగ్యంగా కనిపించడమే కాకుండా, కొన్నిసార్లు అసహజంగా ప్రవర్తిస్తున్నాయి .దీంతో పిల్లలు బయట ఆడుకోవడానికి పంపేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారు బొచ్చు ఓడిపోవడం ,గాయాలు కనిపించడం వంటి లక్షణాలు వైరస్ వ్యాధి, లేదా చర్మ సంబంధిత వ్యాధి సంకేతాలుగా భావిస్తున్నారు. రేబిస్ వ్యాధి వంటి ప్రమాద సంకేతాలు అయితే ప్రజలకు ప్రాణ హాని కలగొచ్చు అని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామపంచాయతీ అధికారులు, పశువైద్య శాఖ సిబ్బంది ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు .వెంటనే పశు వైద్య బృందాన్ని పంపించి కుక్కల ను పరీక్షించి అవసరమైన టీకాలు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే అనారోగ్య కుక్కలను పట్టుకుని చికిత్స అందించి , వీది కుక్కల నియంత్రణకు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## జీపి కార్మికుల వేతనాలు చెల్లించాలి

## ఇల్లందు ఎంపిఓ కి ఐఎఫ్టియు వినతి



తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి,23.

గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమె చెల్లించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ& మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ) చిరంజీవికి వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ నిత్యం గ్రామపంచాయతీలను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వేతనాలు చెల్లించకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు తొగర సామెల్,మండల అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు,జిల్లా నాయకులు రామండ్ల మోహన్ రావు,టి. సుమలత,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నతండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

## ఎంచగూడెంలో హృదయ విదారక ఘటన



తొలి సమయం కొత్తగూడ 23 ఫిబ్రవరి 2026

కొత్తగూడ మండలం ఎంచగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుజ్జ కమలాకర్ రావు ములుగు జిల్లా మేడారం వైపు బయలుదేరగా, మార్గమధ్యంలో బైక్ అదుపుతప్పి కిందపడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.మరణవార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధు వులు, గ్రామస్తులు అక్కడికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. కమలాకర్ రావు మృతదేహాన్ని గ్రామానికి తరలించగా, ఎంచగూడెం గ్రామం అంతా శోకసంద్రంగా మారింది. సాంప్రదాయంగా హిందూ సంప్రదాయాల ప్రకారం కుమారులు అంత్యక్రియలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే కమలాకర్ రావుకు కుమారులు లేకపోవడంతో, ఆయన కూతురు రస్మిత తండ్రి అంత్యక్రియలను నిర్వహించింది. గుండె నిండా బాధతో, కన్నీళ్లు ఆపుకుంటూ తండ్రికి తలకొరివి పెట్టిన ఆ దృశ్యం అక్కడి వారందరినీ కలచివేసింది.ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. కమలాకర్ రావు మృతి పట్ల గ్రామస్థులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## మేయర్‌ను సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

- పాల్గొన్న బిఆర్ఎస్ యువజన నాయకులు మద్దెల సుధీర్ కుమార్

తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 23 :



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ ను మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఘనంగా సన్మానించారు. సోమవారం బిఆర్ఎస్ కార్పొరేటర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బిఆర్ఎస్ యువజన నాయకులు మద్దెల సుధీర్ కుమార్ లు ఇటీవల నూతనంగా మేయర్ పదవి భాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలి యచేశారు. పార్టీలకు అతీతంగా నూతన కార్పొరే షన్ అభివృద్ధికి కృషి చేయాలని అందుకు తమ వంతు సహకారం ఉంటుందిని ఆమె తెలిపారు.

## కుమ్మెర ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి



(ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు)

తొలి సమయం, వనపర్తి; ఫిబ్రవరి, 23.

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో రెండు నెలల బాలిక మృతి కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ డిమాండ్ చేశారు. ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. కుమ్మరలో మల్లన్న జాతర సందర్భంగా రజక కులం కు చెందిన మహిళలు కీర్తి, మౌనిక దైవ దర్శనానికి రెండు నెలల పసిపాపతో కలిసి వెళ్ళగా అగ్రవర్ణానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్ని రెడ్డి తదితరులు అడ్డగించారన్నారు. ఎందుకు వెళ్ళనీయటం లేదని ప్రశ్నించినందుకు నోటితో చెప్పలేని బూతులు తిట్టి దాడికి దిగారు అన్నారు. ఆ కుటుంబానికి చెందిన గణేష్ ఎందుకు తిట్టారని అడిగితే అతన్ని దారుణంగా కొట్టారన్నారు. ఈ సంఘటనలు రెండు నెలల పాపను అగ్రకులాల వారు కాలితో తన్నితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిందన్నారు. మానవత్వం మరిచి అమానుషంగా ప్రవర్తించిన అగ్రవర్ణాల నిందితులపై ఎస్సీ ఎస్టీ అత్యాచార, హత్యా నేరాల కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, 24 గంటల్లో అరెస్టు చేయాలని, ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ జయమ్మ కోకన్వీనర్ శిరీష, జ్యోతి,సుప్రియ పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు

- పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





తొలి సమయం పాలకుర్తి ఫిబ్రవరి 23

పాలకుర్తిలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజన సోదర సోదరీమణులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజన యువత, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజన సమాజానికి మార్గదర్శకులు, సమానత్వం, సేవా భావం, ధైర్యసాహసాలకు ప్రతీక అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. సంత్ సేవాలాల్ మహారాజ్ గారి ఆశయాలు గిరిజనుల ఐక్యతకు పునాది అని తెలిపారు. గిరిజన హక్కుల పరిరక్షణలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని అన్నారు. యువత మహారాజ్ గారి బాటలో నడిచి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ జయంతి వేడుకల సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా పాలకుర్తి మండలంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి..ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ మండలాల అధికారులు, చైర్మన్ లు, వైస్ ఛైర్మన్ లు,

## మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం



తొలి సమయం, పాల్వంచ, ఫిబ్రవరి 23:

తెలంగాణ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ , డి.సి.ఎం.ఎస్. మాజీ చైర్మన్ కొత్వాలక్రిస్టియన్ , ముస్లిం మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ , డి.సి.ఎం.ఎస్. మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరే షన్ ఎన్నికల్లో పాత పాల్వంచ 46 వ డివిజన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కొత్వాల విమలాదేవి ఎన్నికయ్యారు. ఆమె విజయాన్ని హర్షిస్తూ పాల్వంచ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కొత్వాల తోపాటు ఆయన సతీమణి విమలాదేవి ని శాలువా , బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మైనారిటీలు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారన్నారు. క్రిస్టియన్ ల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల పాస్టర్స్ ఫెలోషిప్ డైరెక్టర్ ఏం. జాన్ విల్సన్ , గౌరవ సలహాదారులు సామ్యులు దయానిధి , కె .ఏసురత్నం , కే. భాస్కరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. అనిల్ కుమార్ , పౌల్, సెక్రటరీ కొత్తపల్లి రవి , క్రిస్టియన్ నాయకులు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

- 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి





తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ : ఫిబ్రవరి 23 ;

భర్త కొత్వాల తోపాటు పాత పాల్వంచలో విస్తృతంగా పర్యటించిన విమలాదేవిపాత పాల్వంచ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు

– రోడ్లు, డ్రైన్లు, పారిశుద్యం, మంచి నీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్ వంటి వసతులు కల్పనకు కృషి చేస్తానని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. తన భర్త రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి.సి.ఎం.ఎస్. మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో కలిసి పాత పాల్వంచలోని రజక బజార్, ముదిరాజ్ బజార్ లలో విమలాదేవి విస్తృతంగా పర్యటించారు. శానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్ సప్లై, మిషన్ భగీరథ సిబ్బందితో పర్యటించి, ప్రజా సమస్యల పరిష్కారానికై సమాలోచనలు జరి పారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ తానెప్పుడూ ప్రజాసమస్యల పరిష్కారానికై ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, వార్డ్ ఆఫీసర్ చందార్కార్, కాంగ్రెస్ నాయకులు వాసుమల్ల సుందర్ రావు, సయ్యద్ యాకుబ్, నిమ్మల మల్లిఖార్జున్, షేక్ ఖాజా మియా, షేక్ కరీం, నిమ్మల వెంకట్రావు, పెంకి శ్రీను, ధర్మ రాజుల రమేష్, డి.వి , సయ్యద్ వజీర్, ధర్మరాజుల సాయిబాబు, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, ముదిగొండ నాగేశ్వరరావు, కుసు మరాజుల సరవయ్య, కుసుమరాజుల కృష్ణ, బూసి శ్రీను, తిరు మలరావు, కిషోర్, యడ్ల ముత్యం, నిమ్మల గోపాలకృష్ణ, నిమ్మల పురుషోత్తమ్, సాంబశివరావు, ఉషా కిరణ్, నిమ్మల మోహన్, బొడ్డు రాములు, బొందిల బాలు, షేక్ యాకుబ్, బందారు తేజ, బొమ్మకంటి సంపత్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కపై విమర్శలు చేస్తే ఖబర్దార్”

## బడే నాగజ్యోతికి మాజీ జెడ్పిటిసి ఈసం రమసురేష్ ఘాటు హెచ్చరిక

తొలి సమయం గంగారం 23 ఫిబ్రవరి 2026

గంగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాజీ జెడ్పిటిసి ఈసం రమసురేష్ తీవ్ర స్థాయిలో స్పందించారు. మంత్రి సీతక్కపై అన వసర విమర్శలు చేస్తున్న బడే నాగజ్యోతిని ఆయన నేరుగా హెచ్చరిం చారు. “మంత్రి సీతక్కను విమర్శించే స్థాయి నీది కాదు నీ స్థాయికి తగ్గట్టుగా మాట్లాడాలి. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకురాలిపై నిరాధార ఆరోపణలు చేస్తే ఖబర్దార్” అంటూ బడే నాగజ్యోతిపై ఈసం రమసురేష్ ఘాటుగా వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం కోట్లాడి సాధించుకున్నామని, కానీ గత బిఆర్ఎస్ పాలనలో ఆ ప్రయోజనాలు ఒకే కుటుంబానికి పరిమితమయ్యాయని విమర్శించారు. గంగారం, కొత్తగూడెం మండలాల అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదని అన్నారు.గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సీతక్క జలసౌధలో చీఫ్ ఇంజనీర్‌ను నిలదీసి ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెంలోని జె. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారని వివరించారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదుల వంటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.అలాగే కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగి రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిందని విమర్శించారు.



కమిషన్ల కోసమే రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీసిన వారు ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్న మంత్రిపై ఆరోపణలు చేయడం తగదన్నారు.మంత్రి సీతక్కపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, ప్రజల ముందే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బడే నాగజ్యోతిని ఈసం రమసురేష్ డిమాండ్ చేశారు. సమావేశంలో మండల, యువజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌కు ఘనంగా సన్మానం



**తొలి సమయం పెబ్బేరు ఫిబ్రవరి 23**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్, కౌన్సిలర్లుగా పదవి బాధ్యతలు చేపట్టిన సభ్యులను పట్టణ కేంద్రంలోని శ్రీ నిర్మలాచల రాజయోగ ఆశ్రమ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ముందుగా మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కు బొకేతో సన్మానించి, ఫోటో ఫ్రేమ్ ను జ్ఞాపకార్ధకంగా అందజేశారు. అనంతరం వైస్ చైర్మన్ సుమిత్ర, 4వ వార్డు కౌన్సిలర్ జములమ్మ, 5వ వార్డ్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, 6వ వార్డ్ కౌన్సిలర్ తాటికొండ కృష్ణ, 7వ వార్డ్ కౌన్సిలర్ శివ సాయి, 11వ వార్డు కౌన్సిలర్ యం.డి.పర్వీస్ షకీల్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ లను ఆలయ కమిటీ సభ్యులు పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాజయోగ ఆశ్రమం చాలా సంవత్సరాల నుంచి ప్రతి పౌర్ణమి రోజు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. అలాగే గతంలో సర్పంచ్ గా అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ ఈ ఆలయ అభివృద్ధికి తోడుపడ్డారని , మళ్లీ చైర్మన్ గా బాధితుల స్వీకరించి ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉందని.... శ్రీ కాశీ విశ్వేశ్వర బాల బ్రహ్మేంద్ర స్వాముల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన నాగసానిపల్లి సర్పంచ్ సుజాత రాజశేఖర్





**తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 23**
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ సుజాత రాజశేఖర్ వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ ఆదర్శ సురభి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామ అభివృద్ధికి సహకరించాలని, గ్రామంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ భరత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన ఎస్సై గిరిధర్ రెడ్డి





**తొలి సమయం గూడూరు 23 ఫిబ్రవరి 2026**
గూడూరు మండల కేంద్రంలో రెండవ దశ రోడ్డు ప్రమాద నివారణ వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు వేగ నియంత్రణ, సీటుబెల్ట్ మరియు హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు నిబంధనలు కచ్చితంగా పాటిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు శాఖతో పాటు ప్రజల సహకారం అత్యంత కీలకమని ఎస్సై గిరిధర్ రెడ్డి అన్నారు

# వెన్నం రాఘవేందర్ రెడ్డి చిత్ర పటానికి పూలతో ఘన నివాళ్లు అరించిన సీఎం రేవంత్ రెడ్డి



**- రెడ్యాల గ్రామంలో డీసీసీ రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపిన రాష్ట్ర రెవెన్యూ మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు**



తొలి సమయం, మహబూబాబాద్ ఫిబ్రవరి 22: సీఎం రేవంత్ రెడ్డి, మరియు రెవిన్యూ శాఖ మంత్రి బొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ ఎంపీ పోరిక బలరాం నాయక్ స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ లతో రెడ్యాల గ్రామం సందడి చేసింది, సీనియర్ రాజకీయ నాయకులు సౌమ్యులు వెన్నం రాఘవేందర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం రాఘవేందర్ రెడ్డి గురించి తన అరుదైన విలువలతో కూడిన వ్యక్తిత్వం గురించి మాట్లాడారు,తన కుమారులు డీసీసీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టీవీ గ్రూప్స్ యాజ మాన్యం విజయ రెడ్డిలకు మరియు కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఆత్మీయ ఓదార్పు చేసారు రెడ్యాల గ్రామం చుట్టేడు గ్రామాలు, జిల్లా కాంగ్రెస్ పార్టీశ్రేణులు నాయకులు కార్యకర్తలు అశేషంగా తరలి వచ్చి మృతులు రాఘవేందర్ రెడ్డి చిత్ర పటానికి పూలతో నివాళ్లు అర్పించారు

# ఘనంగా సెకండ్ ఎడిషన్ సీఎం కప్‌లో ఓపెనింగ్ సెరిమనీ





**తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ 22:**
ఘనంగా ఖమ్మం లో సెకండ్ ఎడిషన్ సీఎం కప్ తో పాటు బాల్ బ్యాడ్మింటన్‌కు, క్లోజింగ్‌సెరిమనీఆర్చరీకి నిర్వహించారు 21వ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టర్ మరియు మేయర్ చేతుల మీదుగా గెలుపొందిన ఆర్చరీ క్రీడాకారులకు మెడల్స్ మరియు సర్టిఫికేట్లు అందజేయడం జేశారు ఈ కార్యక్రమం లో డివైఎస్ఓ సునీల్ రెడ్డి,ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఆర్చరీ కార్యదర్శి పుట్టా శంకరయ్య,ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి క్రిస్టఫర్ బాబు,బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ సెక్రటరీ రమణ,బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు సురేష్,బాల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి బొంతు శ్రీనివాస్,పాఠశాల క్రీడల కార్యదర్శి రామారావు ,ఆదర్శ్ కుమార్,అలాగే ఇతర క్రీడా ప్రముఖులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడ 3వ వార్డులో డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం

**పనుల్లో నాణ్యత, పారదర్శకత ఉండాలి : సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ**



**తొలి సమయం కొత్తగూడ 23 ఫిబ్రవరి 2026కొత్తగూడ :** మండల కేంద్రంలోని 3వ వార్డులో నూతనంగా మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ శుభప్రారంభం చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, దీర్ఘకాలం ఉపయోగపడేలా నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా సమయపాలనతో పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తగ్గించడంలో ఈ డ్రైనేజీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# పసికందును హత్య చేసిన అగ్రకుల రెడ్డి దొరలను కఠినంగా శిక్షించండి



**న్యాయ విచారణ కోసం ప్రత్యేక కోర్టుని ఏర్పాటు చేయాలి.**

**ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర కమిటీ సభ్యుడు మోతిలాల్ డిమాండ్**

**తొలి సమయం, కొమరారం; ఫిబ్రవరి, 23**
తెలంగాణ రాష్ట్ర, నాగర్కర్నూల్ జిల్లా తాండూర్ మండలం కుమ్మెర మల్లన్న జాతర లో చాకలి కుటుంబం పై, మరియు ఐదు నెలల పసికందును కాళ్ళతో తన్ని, గొంతునులిమి చంపడం చాలా దారుణం అని,సభ్య సమాజం తలదించుకునే సంఘటన అని, అగ్రకుల రెడ్డి దొర ను ఇప్పటికి హంతకులను పట్టుకొకపోవడం, హంతకులకే పోలీస్ లు కొమ్ముకాయడం చాలా బాధాకరం అని ప్రగతిశీల యువజన సంగం పి వై ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు వాంకుడోతూ మోతిలాల్ అన్నారు.దైవ దర్శనం కోసం వచ్చిన చాకలి కుటుంబం, దర్శనం టికెట్ ఎందుకు తీసుకోవాలి, మా దగ్గర డబ్బులు లేవని, మేము బయటి నుండి దర్శనం చేసుకుంటామని చెప్పిన వినకుండా, దొర అహంకారం తో మహిళా ను అసభ్యపదజాలం తో దుశించి, మహిళా ను, మహిళా భర్త ను గదిలో బందించి, కులం పేరుతో దుశించి గొడ్డును భాడినట్టుగా బాధారని, చివరికి ఐదు నెలల పసికందు ను అనే మానవత్వం లేకుండా చంపివేశారని, సంఘటన జరిగి నేటికీ ఐదు రోజులు అయినప్పటికీ నిందుతులని అరెస్ట్ చేయకుండా, హంతకులకే స్థానిక ఎమ్మెల్యే లు మద్దతూ ఇస్తున్నారని,ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే హంతకులని అరెస్ట్ చేసి, న్యాయవిచారణ వేగంగా జరపాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలనీ, బాధితుల కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 23**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కు, గ్రామస్తులు మీతో తెలియజేయడం ఏమనగా నగరాల శివారులో ఉన్న సర్వేనెంబర్ 666 లో భూమి విస్తీర్ణము బంగారు మైసమ్మ దేవత దగ్గర ఉన్న స్థలం, సవరమ్మ గుడికి స్థలమును కోరడమైనది , కావున గ్రామ ప్రజలపై దయుంచి మాకు ఇటు స్థలము కేటాయించగలరనీ వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొంత మంది గ్రామ పెద్దలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ





**తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 23**
నేడు శ్రీ రంగాపురం మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధుల నుంచి వచ్చిన నిధులతో బస్సు స్టాండ్ సమీపంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం భూమి పూజ చేసిన శ్రీ రంగాపురం గ్రామ సర్పంచ్ మద్దిలేట్టి.మరియు అధికారులు.వారితో పాటు అధికారులు హరి నారాయణ,సురేందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు సతీష్ , చింతలయ్య,ఆంజనేయులు రాము,లక్ష్మణ్,రాజు,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**తొలి సమయం కొత్తగూడ 23 ఫిబ్రవరి 2026**
కొత్తగూడ మండలం రామన్నగూడెం తండాలో బంజారా సమాజ ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సం దర్భంగా గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. సర్పంచ్ పార్వతి దేశ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి గీతాలు, నినాదాలతో తండా మార్మోగింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు సేవాలాల్ మహారాజ్ బోధించిన సత్యం, నీతి, ఐక్యత మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. బంజారా సమాజ అభివృద్ధికి ఆయన చూపిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని కొని యాడారు. కార్యక్రమం అనంతరం ప్రసాదం పంపిణీ చేసి, సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు."జై సేవాలాల్ జై జై మేరమయ్యాడి" నినాదాలతో రామన్నగూడెం తండా మార్మోగింది.

# ఉపాధి హామీ కూలీలకు పనిముట్ల పంపిణీ: సర్పంచ్ రమేష్ బాబు



ఇల్లందు మండలం, విజయలక్ష్మి నగర్. ఉపాధి హామీ పథకం కూలీలకు ప్రభుత్వం మంజూరు చేసిన పనిముట్లను సర్పంచ్ రమేష్ బాబు పంపిణీ చేశారు. విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ కార్యాల యం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ,అర్హులైన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఎండలు పెరుగుతున్న దృష్ట్యా పని ప్రదేశాల్లో కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తలపాగా ,మంచినీరు పనిచేయు ప్రదేశాల్లో ఉంచుకోవాలని సూచించారు.